


April Koumudi Cover Page Super. చూడంగానే మనసు ప్రశాంతంగా అనిపించింది..

Thank you,
***Chilakalapudi Vani, Hyderabad***

ఏప్రిల్ కౌముది ఎంతో బాగుంది. కథా సాగర మథనం శీర్షిక చాలా బావుంది. 130 పైగా కథలను చదివి ఒక కథను ఎన్నిక చేయడం ఎంత శ్రమ! కె.ఎమ్.కె గారికి ధన్యవాదాలు. మా లాంటి వారికి ఎంత మంచి సాహిత్యం నలుదిశలా మొలకెత్తుతోందో చూపిస్తూ దిశా నిర్దేశం చేస్తున్నందుకు!

కాంతి గారికి అభినందనలు చక్కని ముఖచిత్రం అందించినందుకు.

*నాగలక్ష్మి*

*హైదరాబాదు.*

Your editorial is very natural...a good example with a good message...
Very proud to see so many "writers" participating in the competition..Congratulations to "Koumidi" team..

Regards

***Jaya.***

***Australia***

It is a pleasant surprise for me to see your email. Thanks for that.
I have read all the serials, short stories and other features published in the April issue. Thanks very much for introducing my father's book 'Sri Lalitha Sahasra namam', I like the way it is presented, both the picture and the review.
May God bless you for all your efforts and dedication.

Sincerely yours

***Hymavathi Attaluri***

***UK***

Thanks for remembering me and sending Beautiful,Valuable and Exciting edition. We are seeing our old friend KIRAN PRABHA GARU in every Page.Once again thanks.Ur's ever loving ...

***Gopalakrishna Kasani.***

***Senior Public Prosecutor, Kakinada, A.P.India***

Thanks for reviewing ROJULU MARAYI MUSIC. These days such good movies will not come.You are doing a very good job by reviewing such movies pl keep it up.:

***Mukku venkatesh***

***Editor: Monthly magazine in Telugu,***

***Andhra Social & Cultural Association, Chennai, India***.

Received April issue of KOUMUDI with pleasure.
Cover page design and your poetic version are simply superb.
Hope all cover pages will be compiled into a book in near future for the pleasure of readers and viewers.

With best regards,
***P.S.Narayana.***
***HYDERABAD***

అజ్జి బాబోయ్..ఈ ఫణికుమార్ గారెవరో కానీ మా డొక్కలు చించేస్తున్నారండీ. ఆయన టేకిట్ ఈజీ అంటున్నారు కాబట్టి తేలిగ్గా తీసేసుకుందామన్నా నవ్వుతో పొట్ట పట్టుకోక తప్పడం లేదు. ఎంతో వీజీగా నెలనెలా వీశెడు వీశెడు కామెడీలు అందిస్తున్నారు. మరీ ఈ నెలలో వొచ్చేసిన వసంతకుమార్ ఐతే మాత్రం మమ్మల్ని తినేసాడంటే నమ్మండీ..గాంధీ గారిని పాలతో కడగటం అన్న ఆలోచన వచ్చినందుకే వసంతకుమార్‌కి నోబుల్ ప్రైజు ఇచ్చి పారెయ్యాల్సిందే! ( బైదివె.. ఆనె సీరియస్ నోట్..ఈ కామెడీ కథలు ప్రతినెలా మమ్మల్ని కట్టిపడేస్తున్నాయి. రచయితకి అభినందనలు)

**పెద్దింటి వాసుదేవ రావు, హైదరాబాదు**

డొక్కా శ్రీనివాస ఫణికుమార్ గారి ఫీచర్ ప్రతినెలా మమ్మల్ని నవ్వుల నదిలో ముంచి తేలుస్తోంది. ఇంతకు ముందు వంగూరి గారి అమెరికామెడీ కోసమే ఎదురు చూసే వాళ్ళం.. ఇప్పుడైతే గత కొద్ది నెలలుగా 'టేకిట్ ఈజీ' కోసం కూడా అంతకు మించి ఎదురుచూస్తున్నాం.

**ఐ.వి.రమాదేవి వాషింగ్టన్ డి.సి.**

టేకిట్ ఈజీ.. ఆర్టికిల్స్ చక్కటి కామెడీ స్కిట్ చూసిన ఫీలింగ్ ఇస్తున్నాయి. ఎవరైనా పూనుకుంటే చక్కటి టి.వి. సీరియల్ తయారౌతుంది ఈ కథలతో.. గుడ్ జాబ్ శ్రీనివాస ఫణి కుమార్ గారూ..

**యలమంచిలి బసవరాజు, గుంటూరు**

వేదుల సుభద్రగారి 'అగ్రహారం కథలు' మళ్ళీ మమ్మల్ని గోదావరి తీరానికి, అమాయక పల్లె ప్రజల మధ్యకీ తీసుకెళుతున్నాయి. ఈ నెలలో రచయిత్రి వ్రాసిన 'పెద్దావిడ ప్రయాణం' లో పైకి హాస్యం కనిపించినా అంతరాంతరాల్లో అమాయకుల మనసుల మధ్య నుండే నిష్కల్మషమైన ప్రేమాను రాగాల విశ్వరూపం కనిపిస్తుంది. ఇలాంటి సున్నితమైన భావాలతో నిండిన కథలు చదువుతుంటే ఎప్పుడో ఆ పాత్రల్ని ఎక్కడో చూసినట్లే అనిపిస్తుంది. మళ్ళీ నెలలో అగ్రహారంలో ఏ ఇంటికి తీసుకెళతారోనని ఉత్సాహంగా ఎదురు చూస్తున్నాం.

**కె.ఎస్.గురునాథ్ ప్రసాద్, శాక్రిమెంటో**

దశిక శ్యామల గారి 'అమెరికా ఇల్లాలి ముచ్చట్లు' ముచ్చటగా రెండు , మూడు పేజీలే ఉంటున్నా చక్కటి సందేశాన్ని, అమెరికాలోని అమాయకమైన తెలుగు ఇల్లాలి మనసులోని చిన్న చిన్న భావ సంఘర్షణలనీ చమత్కార భరితంగా చెపుతున్నారు. అందరమూ అనుకునే విషయాలే ఐనా రచయిత్రి అందులో చూస్తున్న, చూపిస్తున్న కొత్త కోణాలు ఆసక్తికరంగా ఉంటున్నాయి.

**సత్య కె.రావు , న్యూ జెర్సీ**

'కాలమ్ దాటని కబుర్లు' 'అమెరికాకమ్మ కథలు' 'టేకిట్ ఈజీ' మూడూ ఒక దానితో ఒకటి పోటీ పడుతున్నాయి. రమణి గారు నవలా రచయిత్రిగా, సినీ రచయిత్రిగానే తెలుసు కానీ ఇంత చక్కటి హాస్యం రాస్తారని ఇప్పుడే తెలిసింది. ఈ కబుర్లు నల్లేరు మీద నడకలా సాగిపోతున్నాయి. ఏప్రిల్ నెలలో రమణిగారు వ్రాసిన కోటేశ్వరరావులు తెలుగు వారు ఎక్కడుంటే అక్కడ నూటికొక్కరైనా ఉంటారు. ఇలాంటి కోటీశ్వరరావుల అవసరం అమెరికాలో ఏమో కానీ ఆంధ్రాలో ఐతే ఎంతైనా ఉంది. ఇలాంటి పైరవీకారులు లేని ఇండియాని ఊహించుకోలేము(మళ్ళీ వందేళ్ళు వెనక్కి వెళితే తప్ప). సీరియస్ విషయాల్ని కూడా సరదాగా మనసుకి హత్తుకునేలా వ్రాస్తున్న రమణిగారికి థాంక్స్..

*శృంగారం శ్రీనివాసాచార్యులు , విజయవాడ*

బలభద్రపాత్రుని రమణి గారి 'కాలమ్ దాటని కబుర్లు' వేడి వేడి బఠాణీల్లా ఉంటున్నాయి. ఈ నెలలో వ్రాసిన పైరవీల ప్రహసనం పెద్ద హైలైట్. ఆంధ్రప్రదేశ్ లోనే కాదు ఇండియాలో ఎక్కడ ఏ గవర్నమెంటు పనికావాలన్నా పైరవీలు తప్పని సరే. మరి పైరవీలు చేయాలంటే పైరవీకారులు తప్పదుకదా. అసలు గవర్నమెంటే దీర్ఘంగా ఆలోచించి ప్రతి డిపార్ట్మెంట్‌లో ఒక అఫీషియల్ పైరవీ ఆఫీసర్‌ని నియమిస్తే బావుంటుందేమో!

*కొల్లి రఘునాథ్, ఢిల్లీ*

ఏప్రిల్ నెలలో వచ్చిన ఆరి సీతారామయ్య గారి 'మామంచి మాస్టారు' వ్యాసం ఆర్ద్రపూరితమైన కథలా ఉంది. ముఖ్యంగా చివరి వాక్యంతో ఆయనలోని కథకుడిని బయటికి తీసారు. చక్కగా ఉంది. కేవలం జరిగిన సంఘటనలని ఏకరువు పెట్టడమే కాక, అవి తనపై కలిగించిన ప్రభావాన్ని సరళంగా, ఎఫెక్టివ్ గా చెప్పారు. ఈ సిరీస్ లో వచ్చిన ఆర్టికిల్స్ అన్నింటిలోకీ ఈ వ్యాసం ప్రత్యేకంగా నిలుస్తుంది.

*కేతవరపు సత్యవాణి, డిట్రాయిట్*

'యాత్రా స్పెషల్' లో ప్రతినెలా మీరు ప్రచురిస్తున్న ఫోటోలు బావుంటున్నాయి. ప్రపంచంలో ఎక్కడెక్కడో ఉంటున్న వారి నుంచీ ఫోటోలు సేకరించి ప్రచురిస్తున్న మీ శ్రమకి అభినందనలు. ఆస్ట్రేలియా, కువైట్, హైదరాబాదు, లండన్, భూటాన్..ఎక్కడెక్కడినుంచో మీకు ఫోటోలు రావడం 'కౌముది' కి గల ప్రాచుర్యాన్ని తెలియచేస్తోంది. మంచి శీర్షికని ప్రతిభావంతంగా నిర్వహిస్తున్న మీకు హేట్సాఫ్..!

*ఎ.వి.ఆర్. కృష్ణమూర్తి - కేంబ్రిడ్జ్, యు.కె*

ప్రతినెలా మీరు అందిస్తున్న 'మొదటి సినిమా' వ్యాసాలు చాలా ఇంట్రెస్టింగ్‌గా వుంటున్నాయి. మొన్ననే 'ఈనాడు'లో కోటి గారి గురించి ఆయన హైస్కూలు దాటి చదువుకోలేదని తెలుసుకున్నాం. కౌముదిలో ఆయన గురించిన సమగ్రవ్యాసం మరిన్ని విశేషాలు తెలియచేసింది. లక్ష్యసిద్ధి కోసం ఎవరెంత కష్టపడ్డారో ఈ వ్యాసాలు అద్దంలో చూపిస్తున్నాయి.

*కొడాలి విజయలక్ష్మి , బరంపురం, ఒరిస్సా*

ఈ నెల మీరు ప్రచురించిన ప్రత్యేక వ్యాసం 'సుబ్రహ్మణ్యసృష్టి' మాకు ఎన్నో కొత్త విషయాలని తెలియచేసింది. ఈ వ్యాసం వ్రాసిన 'వసుంధర' గారికి అభినందనలు. అరుదైన ఇలాంటి విశేషాలని అందించడం మీకే చెల్లింది.

*ఐ.వి.శంకర్రావు , పసడీనా, కాలిఫోర్నియా*

'చందమామకి వెన్నెముక' వ్యాసంలో సుబ్రహ్మణ్యం గారి గురించిన వివరాలు తెలుసుకుని చాలా ఆశ్చర్యపోయాము. మేము చిన్నప్పుడు ఎంతగానో అభిమానించిన సీరియల్స్ వెనకాల ఉన్న నిజమైన శక్తి గురించి ఇన్ని దశాబ్దాల తర్వాత తెలుసుకున్నాము. ఈ సమాచారాన్ని అందించిన మీకు ఎన్ని కృతజ్ఞతలు తెలియచేసినా సరిపోదు.

*సుంకర కృష్ణమూర్తి , అల్బనీ, న్యూయార్క్*

'కొందరు అవకాశం ఉండీ ఆలోచనలేక నష్టపడతారు. కొందరు ఆలోచన వుండి అవకాశం రాక కష్టపడతారు..' మారుతీరావు గారు నవలలో కేవలం దృశ్యాలని కళ్ళకి కట్టినట్టుచూపించడమే కాక , ఇలాంటి కలకాలం గుర్తుండే వాక్యాలని పేరుస్తూ మా మనసుల్ని కొల్లగొట్టేస్తున్నారు.

*పి.రమాకాంతరావు , చెన్నై*

మారుతిరావు గారి సీరియల్ 'వెన్నెల కాటేసింది' నెల నెలకీ పదునెక్కుతోంది. ఈ సీరియల్ చదువుతున్నంతసేపూ 1960 ప్రాంతాల్లోని ఒక మంచి కుటుంబగాధా చిత్రం చూస్తున్నట్లుంది. ఇదే పాత సినిమా ఐతే అక్కినేని, సావిత్రి ప్రధాన పాత్రలకి సరిగ్గా సరిపోయేవారు. ఇంత మంచి నవల ఏ నిర్మాతల చేతిలోనూ ఎందుకు పడలేదా అని ఆశ్చర్యంగా ఉంది. ఇంతమంచి నవల అందిస్తున్న కౌముది కి థాంక్స్ చెబుతున్నాము.

*ఆర్.కె. రత్నకుమార్, మేరీలాండ్*

ఈ నెలతో ముగిసిన అద్దెకిచ్చిన హృదయాలు సీరియల్ మల్లాదిగారి మార్కుతో ముగిసింది. సంఘటనల్లో అక్కడక్కడా అసహజత్వం కనిపించినా 40 ఏళ్ళ క్రిందటి నవల కాబట్టి ఆ దృష్టితో చూస్తే అప్పుడే చాలా ఎడ్వాన్స్డ్ గా ఆలోచించి వ్రాసిన మల్లాది గారిని మరోసారి మెచ్చుకోవాలి.

*ఎ.ఎస్.వి.జ్యోతి , మినియాపోలిస్*

మొత్తానికి అద్దెకిచ్చిన  హృదయాన్ని పూర్తిగా అర్థం చేసుకున్నదెవరో సస్పెన్స్‌లో పెట్టేసి ముగించేసారు. వెనక్కి వెళ్ళి అన్ని భాగాలూ మళ్ళీ తిరగేసాను, ఏమైనా క్లూలు కనిపిస్తాయేమో నని ..ప్చ్..లాభం లేదు. అస్సలు క్లూ దొరకలేదు.. ఇంతకీ హీరో ప్లాన్‌ని ముందుగానే పసిగట్టిన అమ్మాయెవరో తెలుసుకోవాలని చాలా కుతూహలంగా వుంది..

*జగడాల నారీమణి , హైదరాబాదు*

శివానీ కథ మంచి ఆసక్తికరమైన ఘట్టంలో ప్రవేశించింది. ముందులో సాదా సీదా నవలే అనుకున్నాం కానీ, మంచి మలుపులతో నెక్స్ట్ సంచికకోసం ఎదురుచూసేలా చూస్తోంది.

*జి.జె.ఉమారాణి, బెంగుళూరు*

పడమట సూర్యోదయం ..కొంచెం స్లోగా నడిచినట్లుంది. కథలో వేగం పెరిగితే తప్ప సీరియల్ మీద పాఠకులకి ఇంట్రెస్ట్ పెరగదు. మీకే విషయం తెలియదని కాదు కానీ కథలో కాస్త వేగం పెంచమని చెప్పడానికే ఈ ఉత్తరం.

*పర్చా రవీంద్రబాబు , పసడీనా, కాలిఫోర్నియా*

వారణాసి నాగలక్ష్మి గారి 'ఒకప్రేమ లేఖ' కథ చదివిన వెంటనే మా అమ్మతో ఫోన్ లో మాట్లాడాను. ఎందుకో తెలీదు మనసంతా ఆర్ద్రమై పోయింది కథ చదవగానే.

*తెన్నేటి పద్మప్రియ , హౌరా*

'ఒకప్రేమ లేఖ' మా మనసుల్ని పూర్తిగా కొల్లగొట్టేసింది. ఇంతమంచి కథని వేరే పత్రిక అనుమతి తీసుకుని మాకు అందించడం అనేది మంచి రచనలు 'కౌముది' పాఠకులకి అందించాలనే మీ తపనకి నిదర్శనం. ధన్యవాదాలు.

*అత్తిలి సూర్యప్రకాశ రావు , కువైట్*

వారణాసి నాగలక్ష్మి గారి కథ చదవగానే మనసుమూగగా రోదించింది. ఎన్ని సార్లు పెద్దవాళ్ళని అపార్థం చేసుకుంటామో కదా. కథలో అందరీ మంచి వాళ్ళే కానీ చూసే దృష్టిలో ఎంత తేడా ఉంటుందో, సహనానికి వున్న విలువెంతో తెలియచేసారు. ప్రపంచమంతా మంచి మనసులే ఉంటే ఎంత బావుంటుందో..!

*అచ్యుతుని రాంభద్రయ్య - హైదరాబాదు*

వారణాసి నాగలక్ష్మి కథలన్నింటిలోకీ ఈనెల మీరు ప్రచురించిన 'ఒక ప్రేమ కథ' హైలైట్! అతి సున్నితమైన మైండ్ గేమ్‌ని ఎంతో ఉదాత్తంగా చిత్రించారు. మాతృమూర్తులకు మరోసారి వందనాలు.

*కొమరవోలు సత్యవతి, కెనడా*

ఈ నెల మీరు ప్రచురించిన 'నా నేపథ్యం ఖరీదు' కథ ఆధునిక వాస్తవాలకు అద్దం పట్టింది. ఇటీవల హైదరాబాదులోనే ఒక స్టార్ హోటల్ కి వెళ్ళాను. లోపల పల్లెటూరి పూరి గుడిసె సెట్ వేసి అందులో భోజనాలు వడ్డిస్తున్నారు. మా వూరి చెరువుదగ్గర సరిగ్గా అలాంటి హోటలే చిన్నప్పుడు ఉండేది. నాగరికతకోసం పట్నాలకి పారిపోతున్నాం. ప్రశాంతతని కృత్రిమ సెట్‌లలో చూసుకుంటున్నాం. నిజంగా పల్లెజీవన మెంత విలువైందో కదా.

*పి.ఎస్.మూర్తి , విజయవాడ*

చింతలచెరువు సువర్చల గారికథ కొత్తగా సాగింది. మళ్ళీ ఒకసారి మా వూరు వెళ్ళిరావాలని అనిపించింది.

*మల్లాది లక్ష్మీప్రసాదు , ఖరగ్‌పూర్*

కథాసాగర మథనం తన వంతుపాత్ర నిర్వహిస్తోంది. కథల్లో కొంచెం ఎక్కువ సంఖ్యలో సమీక్షిస్తే బావుంటుంది. ఈ నెల ఉత్తమకథగా ప్రచురించిన వేదాంతం శ్రీపతి శర్మ గారి కథ చాలా బావుంది. ఉత్తమ కథ అనడానికి తగిన అర్హతలన్నీ ఉన్నాయి.

*కోసూరు రాధాప్రసూన , జెర్మనీ*

ఈ నెల కథాసాగరమథనంలో ప్రచురించిన ఉత్తమ కథ చదవడానికి బాగానే ఉంది కానీ అంతరార్థం ఏమిటో సులువుగా బోధపడడం లేదు. దృశ్యాలైతే బావున్నాయి. మరి ముగింపులో ఏమైనా వేదాంతసారం ఉందేమో స్పష్టంగా ఐతే తెలీడం లేదు.

*రామ నర్సయ్య ఆర్.ఆర్. వి, చెన్నై*

అనగనగా మంచి కథ శీర్షికలో ప్రచురిస్తున్న కథలు నిజంగా ఆణిముత్యాలే. ఈ నెల ప్రచురించిన 'సెలవయింది' చక్కటి ఆర్ట్ ఫిల్మ్ చూస్తున్నట్లుంది. కథలోని దృశ్యాలు కళ్ళకి కట్టినట్లున్నాయి. అలానే ఒక్కో పాత్రనీ ఒక విధమైన కేరక్టరైజేషన్‌తో కొనసాగించిన విధానం కూడ బావుంది. మా కాలం కంటే కొన్ని దశాబ్దాల క్రిందట వచ్చి మాకు అందుబాటులో లేని ఇలాంటి మంచి కథల్ని పరిచయం చేస్తున్న కౌముదినీ మెచ్చుకోవాలి.

*రాయసం విష్ణు ప్రసాద్ - సన్నీవేల్ కాలిఫోర్నియా*

Mukhachithram adursss.. suuuper.. fantastic... amazing... beautiful... inkaa ilaantivannee oka veyyi padaalu vaadinaa saripodemoo!! I like this one the best of allll!!

*నిషిగంధ , ఫ్లోరిడా*

The latest April issue is very nice. as usual, since the few months i am seeing this on-line magazine during my relaxation time between the work. let me tell u i relax completely, as if i did yoga and stretched up just now.
Probably because of the real 'telugutanam' being potrayed in the presentation of the first page. it is pleasant and very touching. I am enjoying almost all the features on it. Especially the 'sampaakeeyam', the short stories, 'kathalu rayatam ela'. I do write telugu sahityam in my own way and wish to improve it too. I read telugu articles and am comfortible speaking and writing in telugu. so this magazine on-line gives a different, fresh feeling when opening the site it self. it will be a great idea if it can be published as a hard copy too.

*గంటి స్వర్ణబాల, హైదరాబాదు*

♣